

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## గర్భిణులకు హెచ్ఐవి పరీక్ష తప్పనిసరి



**నెల్లూరు మే 18, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో ప్రతి గర్భిణికి హెచ్ఐవి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా అదనపు వైద్యాధికారి, హెచ్ఐవి నివారణాధికారి డాక్టర్ వెంకటప్రసాద్ వెల్లడించారు. గురువారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయ సమావేశమందిరంలో ఐసీటీసీ, ఏఆర్టీ సెంటర్ల కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్‌ల సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న వెంకటప్రసాద్ మాట్లాడుతూ గర్భిణీకి హెచ్ఐవి అని తేలితే వెంటనే ఏఆర్టీ సెంటర్‌కు తరలించి హెచ్ఐవికి తగిన వైద్య చికిత్సలు నిర్వహించాలన్నారు. అలాగే సాధారణ వ్యక్తులకు నిర్వహించే హెచ్ఐవి పరీక్షలపై దృష్టి సారించాలన్నారు. వీరికి వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే వారిని ఏఆర్టీ సెంటర్‌కు తరలించాలని తెలిపారు. వ్యాధిగ్రస్తుల పట్ల అంకితభావంతో మెలగాలన్నారు. సమాజంలో బాధితులపై ఏలాంటి వివక్ష లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్ఐవి నివారణకు ఏఆర్టీ సెంటర్‌లో అన్ని రకాల మందులు ఉన్నాయని వాటిని రోగులు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే గర్భవతుల నుండి పిల్లలకు హెచ్ఐవి సోకకుండా తగిన చికిత్సలు అందించాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు శివ, సురేంద్ర, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## హత్య, రాబరీ, స్నాచింగ్ కేసుల్లో ముద్దాయిలు అరెస్ట్




**కావలి, మే 18 ప్రభాతవార్త** తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం వల్ల కొంతమంది పిల్లలు వ్యసనాల బారినపడి బాలనేరస్తులుగా కటకటాలపాలవుతున్నారని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి పట్టణానికి చెందిన ఫయాజ్ అనే వ్యక్తి ఇద్దరు బాలురతో ఒక హత్య, రెండు రాబరీలు, ఒక స్నాచింగ్ కేసుల్లో ముద్దాయిలుగా ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు తన ఆధ్వర్యంలో కావలి వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావు, టు టౌన్ సిఐ సుధాకర్‌రావు, సిబ్బందితో ఇటీవల కావలి పట్టణంలో జరిగిన ఈ దారుణాల్లో నిందితుల్ని చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ నెల 8,9 తేదిలలో కావలి పట్టణ బాలకృష్ణారెడ్డినగర్‌కు చెందిన షేక్ ఫయాజ్, మరో ఇద్దరు బాలనేరస్తులు కలిసి హత్య, రాబరీలు, స్నాచింగ్‌లు చేసి తప్పించుకొని తిరుగుతున్నారన్నారు. వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. కావలి రైల్వే స్టేషన్ రోడ్డులో రాత్రి 11 గంటలకు నడిచిపోతున్న తాళ్ళూరి వెంకట సత్యనారాయణను ఈ ముగ్గురు స్కూటీపై వచ్చి దాడి చేసి ఆయన వద్ద వున్న ఖరీదైన సెల్‌ఫోన్‌ను లాక్కెళ్లారన్నారు. ఈ నెల 9వ తేది తెల్లవారుజామున కళుగోళమ్మ గుడి వెనకాల రైల్వే అండర్ పాస్ వద్ద నిద్రిస్తున్న వృద్ధుడి దగ్గర డబ్బులు దొంగిలించేందుకు ప్రయత్నించగా ఆ వృద్ధుడు అడ్డుకున్నాడన్నారు. ఈ ముగ్గురు నిందితులు వృద్ధుడ్ని కాళ్లు, చేతులతో ముఖం మీద బలంగా దాడి చేయడంతో మాటపలుకు లేకుండా పడిపోయాడన్నారు. ఈ వృద్ధుడ్ని వైద్యశాలలో చేర్పించగా చనిపోయాడన్నారు. అక్కడి నుండి రైల్వే ట్రాక్ దాటిన తర్వాత వైకుంఠపురం సెంటర్‌లో ఎస్.కె.మస్తాన్ వెళ్తుండగా ఈ ముగ్గురు అతని వద్ద డబ్బులు లాక్కోవడానికి ప్రయత్నించగా అతను ప్రతిఘటించడంతో దాడులు చేసి అతని వద్ద వున్న 150 రూపాయల నగదు లాక్కుపోయారన్నారు. స్థానిక వెంకటేశ్వర సినిమా హాలు వద్ద బండారు రవి అనే వ్యక్తి నడిచిపోతుండగా అతని వద్ద వున్న వివో సెల్‌ఫోన్ లాక్కొని వెళ్లిపోయారన్నారు. ఈ కేసుల్లోని ఈ ముగ్గురు ముద్దాయిల్ని ఈ రోజు అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చడం జరిగిందన్నారు. ఈ ముగ్గురిని అరెస్ట్ చేయడంలో కృషి చేసిన వన్‌టౌన్ సిఐ కె.శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులరెడ్డి, కానిస్టేబుళ్ల భానుచందర్, శివకుమార్‌లను డిఎస్పీ వెంకట రమణ ప్రత్యేకంగా అభినందించారు.

## ఆత్మకూరులో అకాలవర్షం



**ఆత్మకూరు,మే18(ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో గురువారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. గాలులతో కూడిన ఈ వర్షం వలన కొన్ని ప్రాంతాల్లో బీభత్సం జరిగింది. బిఎస్ఆర్ సెంటర్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయానికి వెళ్ళే రోడ్డు మార్గంలో దర్గా ఎదురుగా ఉన్న పెద్ద చెట్టు రోడ్డుపై నేలకొరిగింది . దీంతో ఈమార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ్ల పెనుగాలుల వలన విద్యుత్ తీగలు తెగి రోడ్డుపై పడడం వలన విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత రెండురోజులుగా ఎండవేడిమి తీవ్రమై వడగాల్పులతో తీవ్ర ఉక్కపోతకు వృద్ధులు, పిల్లలకు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. గురువారం కురిసిన వర్షంతో కొంత ఉపశమనం కలిగించింది .

## కోనలో హుండీ ద్వారా నృసింహునికి రూ.78,81,572 రాబడి

**పెంచలకోన(రాపూరు),మే18(ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి హుండీ ద్వారా భక్తులుసమర్పించిన కానుకల ద్వారా రూ.78,81,572 రాబడి వచ్చినట్లు ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి గురువారం తెలిపారు. మార్చి నెల 23వ తారిఖు నుండి మే నెల 18వ తెది వరకు 52 రోజులకు గాను స్వామి వారికి హుండీ ద్వారా ఈ రాబడి వచ్చినట్లు తెలిపారు. దీంతో పాటు మిక్సిడ్ బంగారు ఆభరణాలు 000.421.000గ్రాములు,వెండి కెజి 004.050.000 గ్రాములు వచ్చిటనట్లు తెలిపారు. దీంతో పాటు గత వారం తీసిన తాత్కాలిక హుండీల ద్వారా రూ.24,26,782 రాగా మొత్తం కలిపి 1,03,08,324ఆదాయం స్వామి వారికి వచ్చినట్లు తెలిపారు. అలాగే బంగారు ఆభరణాలు 000.492,000 గ్రాములు, వెండి కెజి 006,095,000 గ్రాములు, యుఎస్ఎ డాలర్‌లు 13, కువైట్ దినార్‌లు 19,సింగపూర్ డాలర్‌లు 10, శ్రీవారి నిత్య అన్నదానం హుండీ ద్వారా రూ.1,97,012 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి,పెంచలయ్య స్వామి జిల్లా దేవాదాయశాఖాధికారి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,పాలక మండలి సభ్యులు,జిల్లా ఎస్‌బిఐ బ్యాంకు రిటైర్డ్ ఆసోషియేషన్ నెల్లూరు వారు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, ఆలయ సిబ్బంది, పాల్గోన్నట్లు ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి పాల్గోన్నట్లు తెలిపారు.

## విద్యుత్ కోతలతో ప్రజలు విలవిల



**సంగం/ బుచ్చి మే 18 ప్రబాతవార్త**
ఒకపక్క ఉక్కపోత...... మరోపక్క విద్యుత్ కోతతో ప్రజలు విలవిలలాడి పోతున్నారు. సంగం,బుచ్చిరెడ్డిపాళెం మండలంలో విద్యుత్ కోతలు అత్యంత దారుణంగా గంటలకొద్ది తీస్తున్నారు.
వేళాపాళా లేకుండా విద్యుత్ కోతలు విధిస్తుండడంతో ప్రజలు అల్లాడిపోతునా న్రు.ఈ సంవత్సరం ఎండలు 45 డిగ్రీల నుండి 48 డిగ్రీల వరకు కాస్తున్నాయి.వృద్దులు,చిన్నపిల్లలు,అనారోగ్య వంతులు విద్యుత్ కోతలతో విలవిలలాడిపోతున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా లేని విద్యుత్ కోతలు ప్రస్తుతం మరలా చూడాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాలకులు స్పందించి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ మురళీధర్



**నెల్లూరుఅర్బన్,మే18,ప్రభాతవార్త** ఎమ్మెల్సీ మేరగ మురళీధర్ గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరినారాయణన్,జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ లను మర్యాదపూర్వకంగా వారిని వేరువేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ఈనెల 1వ తేదీన మేరుగ మురళీధర్ వెలగపూడి లోని శాసనమండలి ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం అక్కడి నుంచి నెల్లూరు వచ్చిన ఆయన జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.

## వైభవంగా శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి రథోత్సవం





**బుచ్చి మే 18 ప్రభాతవార్త** ఆదిదంపతులైన శ్రీమల్లికార్జునస్వామి, పార్వతీదేవి,కామాక్షితాయి రథోత్సవం గురువారం అంగరంగ వైభవంగా సాగింది.వేలాది మంది భక్తజనసందోహం స్వామివారిని అమ్మవారిని దర్శించుకొని పరవశించారు. పుణ్యాహవచనం, విఘ్నేశ్వరపూజ, వాస్తుహోమం,బలిహరణం , తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వామి వారిని అమ్మవార్లను రధాదరులు చేశారు.ఉదయం రాహుకాలం పోయిన తరువాత రథోత్సవం ప్రారంభమై షుమారు 12 గంట వరకు సాగింది. రధాన్ని లాగేందుకు భక్తులు పోటిపడ్డారు. మిరియాలు ఉప్పు చలా ్లరు,టెంకాయలు కోట్టారు.రథం కింద గుమ్మడికాయాలు ఉంచి మొక్కులు తీర్చుకున్నారు.భక్తుల సౌకర్యార్ధం రథం ముందు ట్యాంకర్లతో నీళ్ళు చల్లించార్డు.దొడ్ల డైరీ వారు సుమారు వేల మజ్జిగ ప్యాకిట్లు భక్తులకు అందజేశారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా దివంగత దొడ్ల వెంకటరమణారెడ్డి జ్ఞాపకార్ధం వారి కుమార్తె బేతిరెడ్డి సుప్రజమ్మ, బేతిరెడ్డి త్రినాద్‌రెడ్డి ,జక్కా కోదండరామిరెడ్డి- జక్కా వెంకట్రామిరెడ్డి వ్యవహారించారు.కార్యక్రమాలను ట్రస్టుబోర్డు ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, ట్రస్టుబోర్డు మెంబర్లు తిరువాయి పాటి నందకుమార్,గుమ్మా రఘురామయ్య,తిరుమూరు సుప్రజ,బట్టేపాటి విజయమ్మ,ఆమూలరు ,విమల,గుంటూరు కామేశ్వరీ,కాగొల్లు పద్మ,ముంగర శివకుమార్,శ్రీశైలం శశిశేఖర్‌శర్మ పర్యవేక్షిస్తున్నారు.

**పెద్ద ఎత్తున బందోబస్తు**

బ్రహోత్మవాలలో అత్యంత కీలకమైన రథోత్సవం,కళ్యాణం,తెప్పోత్సవం కాగా ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామారావు,ఎస్ఐ వీరప్రతాప్ ఆద్వర్యంలో 60 మంది ఎఎస్ఐలు,సిబ్బంది గంటి బందోబస్తు నిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా మహిళా కానిస్టేబుల్స్ కూడా కార్యక్రమాలను పర వ్యవేక్షించారు.

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్



**నెల్లూరుఅర్బన్,మే18,ప్రభాతవార్త** రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సార్వత్రిక ఎన్నికల సజావుగా జరిగేందుకు కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేయు మార్గదర్శకాలను అనుసరిస్తూ స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టం అమలుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా,జిల్లా కలెక్టర్లకు సూచించారు.రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెలగపూడి నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు,ఎన్నికలు సజావుగా జరిగేందుకు స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టం ఏర్పాటుకు చర్యలు పెండింగ్ ఎన్నికల అంశాలు,సంబంధిత ఓటరుకుస్పీడ్ పోస్ట్ ద్వారా పంపడం రానున్న సార్వత్రిక ఎన్నికలలో అనుసరించాల్సి న విధవిధానాలపై తదితర అంశాలు సమీక్షించారు.ఎన్నికల కమీషన్ రూల్స్ ప్రకారం పాటించి సమగ్ర విచారణ జరిపి క్లెయిమ్స్ ను పరిష్కరించాలని తెలిపారు.కచ్చితమైన ఓటర్ల జాబితా తయారుచేసి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేందుకు ఎలెక్టోరల్ రోల్,పోలింగ్ సిబ్బంది,బ్యాలెట్ పేపర్,లాఅండ్ ఆర్డర్,ఎలక్షన్ వ్యయం పర్యవేక్షణ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి,పోలింగ్,కౌటింగ్ తదితర అంశాలపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు.ఈవిఎంలు,వివిప్యాట్ వాటి సంబంధిత పరికరాలను భద్రపరుచుటకు గోడౌన్‌లు పూర్తిస్థాయిలో భద్రత ప్రమాణాలు మేరకు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.

## 31వ డివిజన్ అభివృద్ధి పనులను తనిఖీ చేసిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్,మే18,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 31వ డివిజన్ చవటమిట్ట గిరిజన కాలనీ,రాజారామిరెడ్డినగర్ ప్రాంతాలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మేయర్ స్రవంతి జయవర్ధన్,కార్పొరేటర్ బత్తల మంజుల,డివిజన్ ఇంచార్జ్ బత్తల కృష్ణలతో కలిసి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ముందుగా డివిజన్‌లోని చవటమిట్ట గిరిజన కాలనీ ప్రాంతాల్లో హిందూ,ముస్లిం,క్రిస్టియన్ స్మశాన వాటికను మేయర్ సందర్శించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్మశాన వాటికలో కొంతభాగం మురుగునీరు చేరి అపరిశుభ్రంగా ఉందని స్థానికులు చెప్పగా,నగరపాలక సంస్థ సాధారణ నిధులు 5లక్షలు వెచ్చించి స్మశానం లెవలింగ్ పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు.మురుగునీరు స్మశానవాటికలో చేరకుండా ఉండేందుకు కచ్చాడ్రైన్‌ను ఇదివరకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు శాంక్షన్ చేయడం జరిగిందని,అయితే పనులు ప్రారంభం కావాల్సి ఉందని,వెంటనే పనులు ప్రారంభించాలని స్వయంగా కాంట్రాక్టర్‌తో మేయర్ మాట్లాడారు.అనంతరం రాజారామిరెడ్డినగర్‌లో పరిసర ప్రాంతాలలో జరుగుతున్న రోడునడ నిర్మాణ పనులను మేయర్ పరిశీలించారు.సుమారు 20లక్షల రూపాయలతో ఆరు వీధుల్లో జరుగతున్న సిసిరోడ్లకు శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఈ ప్రాంతాల్లో పర్యటించి సిసిరోడ్లు శాంక్షన్ చేయించడం జరిగిందని గుర్తుచేశారు.రోడ్డు నిర్మాణ పనులను త్వరిగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ అధికారులకు ఆదేశించారు.నాయకులు,అధికారులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటోవాలాలు చట్ట పరిధిలో నడపకపోతే వాహనాలు సీజ్



**కావలి, మే 18 ప్రభాతవార్త** కావలి పట్టణం, తదితర ప్రాంతాల్లోని ఆటో డ్రైవర్లు చట్ట పరిధిలో ఆటోలను నడపకపోతే వాహనాలను సీజ్ చేస్తామని కావలి డిఎస్పీ వెంకట రమణ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆటో డ్రైవర్లు విధిగా లైసెన్సులు తీసుకోవాలన్నారు. ఆటో కెపాసిటీ మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. అధిక లోడుకు కళ్లెం వేస్తామన్నారు.అతి వేగంతో నడుపుతూ ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లించేలా ప్రవర్తిస్తున్న డ్రైవర్లపై చర్యలు తప్పవన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా ఆటోలు నడిపితే ఆటోలను సీజ్ చేయడంతో పాటు డ్రైవర్లపై చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ రోజు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

**ప్రజలు అప్రమత్తంగా వుండాలి...**

ప్రజలు అప్రమత్తంగా వుండాలని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. ప్రజలకు వేరే ఊళ్లకు, దూర ప్రాంతాలకు, యాత్రలకు వెళ్లినప్పుడు విధిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. విలువైన నగలు, నగదు ఇంట్లో లేకుండా తగిన విధంగా భద్రపర్చుకోవాలన్నారు. ఎటియం సెంటర్ల వద్ద అపరిచితులకు ఎటియం కార్డు ఇవ్వకూడదని, పిన్ నెంబరు చెప్పకూడదన్నారు. షాపింగ్‌లకు వెళ్లి వస్తువులు కొనుగోలు చేసే మహిళలు వారి బంగారు ఆభరణాలు, హ్యాండ్ బ్యాగులు, పర్సులు జాగ్రత్త చేసుకోవాలన్నారు. కావలి పట్టణంలోని ప్రజలు రాత్రి వేళలలో వారి వాహనాలను ఇంటి ఆవరణలో పెట్టి తాళం వేసి భద్రపర్చుకోవాలన్నారు. వేసవి కాలంలో రాత్రి వేళలలో ఆరుబయట, మిద్దెలపైన నిద్రించినప్పుడు విలువైన వస్తువులు గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కావలి వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ జమాలుద్దీన్‌లు పాల్గొన్నారు.

## శాంతియుతంగా సమస్య పరిష్కారానికి కృషి



**వింజమూరు,మే18(ప్రభాతవార్త:**వింజమూరులోని పాత ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న లేఅవుట్‌లో చర్చ్ ఏర్పాటు విషయమై ఏర్పడిన సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నామని ఎపి స్టేట్ మైనార్టీ కమీషన్ వైస్‌ఛైర్మెన్ డాక్టర్ జోష్వాడెనిల్ అడిపి తెలిపారు. గురువారం సమస్య నెలకొన్న ప్రాంతాన్ని సందర్శించి విచారించారు. గతంలో వేసిన లేఅవుట్‌లో కొందరు ప్లాట్లను కొనుగోలు చేసి ఉన్నారు. వారిలో ప్లాట్‌ను కొనుగోలు చేసిన వ్యక్తి చర్చిని ఏర్పాటు చేసుకోవడంతో మిగిలిన ప్లాట్‌ల వారు అభ్యంతరం తెలిపారు. ఈవిషయం వివాదంగా మారిన నేపథ్యంలో చర్చి నిర్మాణాదారుడు మైనార్టీ కమీషన్‌కు ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదుమేరకు విచారణకు వచ్చిన కమీషన్ వైస్‌ఛైర్మెన్ఇరువురిని పిలిచి మాట్లాడారు. సున్నితమైన సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని , మండల స్థాయి అధికారులు ఇరువురిని సమన్వయం చేసి సమస్య పరిష్కారానికి తగిన విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సమస్య పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేసి నెలరోజుల లోపు ఇరువర్గాలకు ఇబ్బందిలేకుండా సమస్యను పరిష్కరిస్తామన్నారు.

అంతవరకు మైక్‌లు లేకుండా ప్రార్ధనలు చేసుకోవాలని , సమస్యపరిష్కారమైన తర్వాత అప్పటి నిర్ణయం మేరకు నడుచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ పిడి డాక్టర్ నిర్మలాదేవి, తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఒ ప్రసన్నకుమారి, ఎస్ఐ రంగనాథ్‌గౌడ్, స్పెషల్‌బ్రాంచ్ ఎస్ఐ ఎ.వెంకటేశ్వర్లు, పంచాయతీ ఇఒ శీనయ్య, సర్వేయర్ , ఇరువర్గాల వారు పాల్గొన్నారు.

## బియంఆర్ వాటర్ ప్లాంట్ పునరుద్ధరించాలంటూ బియంఆర్‌కు మెసేజ్‌లు

**బిట్రగుంట, మే 18 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని బీద మస్తాన్‌రావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వాటర్‌ప్లాంట్‌ను పునరుద్దరించాలని కోరుతూ గురువారం నుండి ఈ ప్రాంత ప్రజలు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు చరవాణికి మెసేజ్‌లు పంపుతున్నట్లు సేవాదళ్ అధ్యక్షులు బత్తల రవిచంద్ర చెప్పారు. గత 25 రోజుల నుండి సిబ్బంది నిర్వహణ లోపం కారణంగా వాటర్‌ప్లాంట్ మూతపడిన విషయం విధితమే. మండుటెండలో గత మూడు రోజుల నుంచి మండలంలో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఇప్పటికే వాటర్‌ప్లాంట్ మూతబడిన విషయం ఆయన దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు. ఓ ప్రజాప్రతినిధిగా, సేవాతత్పరుడుగా పేరుపొందిన బీద మస్తాన్‌రావు ప్రజల తాగునీటి కష్టాలను గమనించి తక్షణమే వాటర్‌ప్లాంట్ పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలని మండల నలమూలల నుంచి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దళితుణ్ణి లక్ష్యంగా చేసుకొని ఇబ్బందిపెడుతున్నారు



**నెల్లూరుటౌన్,మే18,ప్రభాతవార్త:**నెల్లూరు నగరంలోని జ్యోతినగర్ 5వవీధి నివాసస్తుడైన ఒవృద్ద దళితుడు ఆనంద్‌సాల్మాన్‌ను లక్ష్యంగ చేసుకొని నగరపాలకసంస్త సర్వేయర్ సోమేశ్వరరావు తీవ్రస్తాయిలో ఇబ్బందులు పెడుతున్నాడని ఎస్.సి,ఎస్.టి,బి.సి,మైనారిటి ఐక్యవేదిక జాతీయ ఉపాధ్యక్షుడు వేగూరు విజయకుమార్ ఆరోపించారు.నెల్లూరు నగరం కొండయ్యపాళెంగేటు సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేత్కర్ భవనంలో ఎస్.సి,ఎస్.టి,బి.సి,మైనారిటీల సంఘాల ప్రతినిధేలతో కలసి విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాదారు.ఆనంద్‌సాల్మాన్ గత35సంవత్సరాలనుండి జ్యోతినగర్‌లో నివసిస్తున్నాడని పక్కనవున్న వారికి స్థలం విషయంలో చిన్నపాటి వివాదం వుందన్నారు.ఇదే అదనుగ నగరపాలకసంస్థలో పనిచేస్తున్న సర్వేయర్ సోమేశ్వరరావు ఎటువంటి ముందస్తు అనుమతిలేకుండ ఆనంద్‌సాల్మాన్ నివాసంలోనికి చైన్‌మెన్ ఓజిలి నరసయ్యతోపాటు మరికొంతమందిని ప్రవేశింపజేసి దురుసుగ వ్యవహరించడంతోపాటు బెదిరించి దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.ఇటీవల ఆనంద్‌సాల్మాన్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడని ఆయనకు నోటీసులు పంపుతు కార్పోరేషన్ సర్వేయర్‌వ్యవహారశైలిని దుయ్యబట్టారు.ఇప్పటికే వీరిపై న్యాయపరంగ కేసులు నమోదైవేన్నాయని ఉన్నతాదికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి సర్వేయర్‌ను సస్పెండ్‌చేయాలని డిమాండ్‌చేశారు.పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు చేశామన్న ఏకైక కక్షతో పదేపదే ఆనంద్‌కు నోటీసులు ఇస్తూ వేదనకు గురిచేస్తున్నారని ఆరోపించారు.నగరంలో ఎన్నోసమస్యలు కార్పోరేషన్ పరిధిలో వున్నప్పటికి కేవలం ఒక దళితుణ్ణి లక్ష్యంగ చేసుకొని వేదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.గుండెజబ్బుతో బాద పడుతున్న ఆనంద్‌సాల్మాన్‌కు ఏలాంటి ప్రమాదం వుత్పన్నమైతే అందుకు కార్పోరేషన్ సర్వేయర్ భాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈవిలేఖర్ల సమావేశంలో పలువురు ఎం.ఆర్.పి.ఎస్,దళితసంఘ ప్రతినిధులు కుదుముల సుబ్బారావు,వెంకట్రావు,చిన్నయ్య,సాల్మాన్,జాలాది శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు ఆటలపోటీలు

**జలదంకి,మే18,ప్రభాతవార్త:**వేసవి శిక్షణాశిభిరంలో భాగంగ జలదంకిశాఖ గ్రందాలయంలో విద్యార్ధులకు గురువారం ఆటలపోటీలు నిర్వహించారు.గ్రందాలయా దికారిణి ఆద్వర్యలో పుస్తకపఠనంతో పాటు,కథలు చెప్పించడం,చెస్,స్నేక్‌లాండ్‌లాడెన్,మ్యూజికల్‌చైర్ వంటి ప్రతిబాపోటీలు ఏర్పాటుచేసి విజేతలకు బహుమతులు అందజేశారు.స్వీట్లు పంచిపెట్టారు.

## ప్రమాదాలపై ఆటో డ్రైవర్లుకు అవగాహన



కొడవలూరు మే 18 ప్రభాతవార్త: కొడవలూరు మండలం, నార్త్ రాజుపాలెంలోని ఆటోస్టాండు వద్ద గురువారం కొడవలూరు ఎస్సై సుబ్బారావు జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ఆటో డ్రైవర వోవర్ లోడు వేసుకోకూడదని, ప్రతి ఒక్క ఆటో డ్రైవరు పరిమితంగా ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. అంతేగాక అతివేగంతో ప్రయాణించడం వలన వచ్చే అనర్దాలను వివరించారు. కాబట్టి అతివేగం ప్రయాణించకూడదని ఆటో డ్రైవర్లకు అదేశించారు. అతివేగంగా ప్రయాణించిన వారికి తగిన ఫైన్లు వేస్తామన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు పోలీసులు మరియు నార్త్ రాజుపాలె ఆటో స్టాండు డ్రైవర్లు పాల్గోన్నారు.

## పోలంరెడ్డి వెంకురెడ్డికి నివాళులు అర్పించిన బీద, మాలెపాటి



**కొడవలూరు మే 18 ప్రభాతవార్త:** కొడవలూరు మం డలం, నార్త్ రాజుపాలెంలోని కోవూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివా సంలో గురువారం టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్రయాదవ్, కావలి నియోజకవర్గం ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు పోలంరెడ్డి శ్రీనివాసు లు రెడ్డితండ్రి పోలంరెడ్డి వెంకురెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మనబడి-నాడు-నేడు పనులు జూన్ 1 కల్లా పూర్తి చేయాలి



**బుచ్చి మే 18 ప్రభాతవార్త** మండలంలో మనబడి–నాడు–నేడు పనులు జూన్ ఒకటికల్లా పూర్తి చేయాలని ఎంపిడిఒ నరసింహరావు,ఎంఇఒ దిలీప్‌కుమార్,ఎస్ఎస్ ఎఇ రవికుమార్ సూచించారు. ఎంపిడిఒ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రధానోపాధ్యాయులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు యుద్ద ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని సూ చించారు.పాఠశాలలో టాయిలేట్లు, కిచెన్‌షెడ్లు, మైనర్ అండ్ మేజర్ గదులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రభుత్వ ఈకార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని వారు తెలిపారు.

## సాయినాథునికి ప్రత్యేక పూజలు



**కోవూరు, మే 18ప్రభాతవార్త** : కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కన్నులపండువగా చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఉభయకర్తగా తిరుమూరు నవీన్‌రెడ్డి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ పచ్చిపాల సుజాత, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## ప్రతి సచివాలయంలో తనిఖీ రిజిస్టర్లు తప్పనిసరి



**కోవూరు, మే 18ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని అన్ని సచివాలయాల్లో తప్పనిసరిగా తనిఖీ రిజిస్టర్లు ఉండాలని ఎంపీడీవో శ్రీహరి ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆయన మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చే అర్జీలకు తగు పరిష్కారాన్ని వెంటనే చూపాలన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా దృష్టి పెట్టాలన్నారు. సచివాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగి ఉదయం, సాయంత్రం రెండు వేళలా బయోమెట్రిక్ వేయాలన్నారు. అదేవిధంగా వలంటీర్లు కూడా వారానికి మూడు రోజులు తప్పనిసరిగా అటెండెన్స్ వేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలో వచ్చే ప్రతి అర్జీని రిజిస్టర్‌లో ప్రత్యేకంగా నమోదు చేసి పరిష్కారం అయ్యేలా తగు చర్యలు తీసుకోవా లన్నారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ కల్పన, అన్ని సచివాలయాల కార్యదర్శులు ఉన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు




**కోవూరు, మే 18ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ వేసవిలో ఎకనకడా కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీపీ టి. పార్వతి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యానిన కాపాడాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం ఎండ వేడిమి తీవ్రంగా ఉన్న దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల్లో దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేలా అన్ని గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి 5 గంటల వరకు రోడ్లపై ప్రజలు తిరగకుండా వారిలో అవగాహన పెంచాలన్నారు. ఎంపీడీవో శ్రీహరి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీలు నరసింహులురెడ్డి, సాయిలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## మండలంలో 90 శాతం హౌసింగ్ నిర్మాణాలు పూర్తి



బుచ్చి మే 18 ప్రభాతవార్త మండలంలోని మునులపూడి సచివాలయాన్ని ఎంపిడిఒ నరసింహరావు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వారంలో 4 సచివాలయాలు తనిఖీ చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన రిజిష్టర్లు పరిశీలించారు. ఎప్పటికప్పుడు ప్రజలకోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలియజేయాలని ఆయన సూచించారు. సచివాలయ సిబ్బంది యూనిఫాం,సమయపాలన, తప్పకుండా పాటించాలని అన్నారు. నూరు శాతం హాజరు తప్పక ఉండాలని అన్నారు. మండలంలో 90 శాతం హౌసింగ్ నిర్మాణాలు పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది విది నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆటో వాలాలపై పోలీస్ ప్రత్యేక నిఘా ఉంటుంది


**బహిరంగ వేలము**

శ్రీ వెంకటేష్ పాన్ బ్రోకర్స్, పి.బి.యల్.నెం.216/02రు, ఆంధ్రా బ్యాంకు టర్నింగ్, బుచ్చిరెడ్డిపాళెం వారి తాలూకు కాల పరిమితి గడిచినప్పటికీ తేది 11-02-2017 ది నుండి తే 17-02-2022ది వరకు గల విడిపించని పద్దులు తే 20-05-2023ది ఉదయం 10 గంII నుండి ఆంధ్రా బ్యాంకు టర్నింగు, బుచ్చిరెడ్డిపాళెంలో బహిరంగముగా వేలము జరుపబడును.

పువ్వాడ కోటీశ్వరరావు,
ప్రభుత్వం నియమించిన వేలందారు,
3-13-22బి, గుర్రంవారి వీధి, కావలి-524201.


**ఉదయగిరి మే 18 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఆటో డ్రైవర్లకు ఉదయగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ వి. గిరిబాబు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతుఇటీవల ఉదయగిరిలో ఇద్దరు ఆటో డ్రైవర్లు ఒ ప్రయాణికురాలిపై అత్యాచార యత్నానికి ప్రయత్నించిన క్రమంలో ఆటో డ్రైవర్ల పోలీస్ నిఘా ఖచ్చితంగా ఉంటుందని



తెలిపారు. నిబంధనలు పాటిస్తు ప్రయాణికులను గౌరవిస్తు అధికలోడ్లు లేకుండా పోలీసు వారు చేసిన సూచనలు ఖచ్చితంగా పాటించాలని లేని పక్షంలో చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు.ఆటోకు సంబందించి డ్రైవర్‌కి సంబంధించి రికార్డులు లైసెన్స్‌లు యూనిఫాం ఖచ్చితంగా కలిగి ఉండి ఆటోలలో రికార్డింగ్ బాక్స్‌లు తీసివేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎస్ఐ ఎన్ ప్రభాకర్ తదితరులున్నారు.

## హౌసింగ్ లేవుట్‌లు పరిశీలించిన ఎంపిడిఒ



**ఉదయగిరి మే 18 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని కొండాయపాళెం పంచాయితీలో హౌసింగ్ లేవుట్‌నుఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుప్రభుత్వం ఇచ్చిన సూచనలు మేరకు అధికారులను సమన్వయ పరచుకుంటుటార్గెట్‌ను పూర్తి చేయాలని తెలియజేశారు. వాలంటీర్లను లబ్దిదారులకు హౌస్ నిర్మాణానికి వి విదమైన సహాయ సదుపాయాలు కావాలో లబ్దిదారులకు తెలియపరచి వారు ఇల్లుత్వరగా కట్టుకునే విధంగా వర్క్ పెండింగ్ లేకుండా చూడాలని తెలిపా రు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఇ ,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇమ్రాన్ తదితరులు పాల్గోన్నారు.

## పేదలకు అన్నదానం, వికలాంగులకు బ్యాగ్లు పంపిణీ చేసిన పేరూరి శంకర్



**కావలి, మే 18 ప్రభాతవార్త** కావలి పట్టణం ట్రంకురోడ్డులోని శంకర్ కాంప్లెక్స్ అధినేత పేరూరి శంకర్ తల్లి పేరూరి వరలక్ష్మమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం శంకర్ కాంప్లెక్స్ వద్ద 300 మంది పేదలకు అన్నదానం చేశారు. వంద మంది వికలాంగులకు బ్యాగ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన తల్లి వరలక్ష్మమ్మ జ్ఞాపకార్దకంగా పేదలకు, వికలాంగులకు అన్నదానం, బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా వుందన్నారు. పేదల ఆకలి తీర్చాలన్న తపనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించానన్నారు.ఈ కార్యక్రమంలో పేరూరి శంకర్ సతీమణి శిరీష, కుమార్తెలు యశయశ్వని, వర్షిణి, నేహా, బంధువులు, పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

## జలజీవన్‌మిషన్‌పై అవగాహనా సదస్సు



అనంతసాగరం,మే18ప్రభాతవార్త: మండలకేంద్రమైన అనంతసాగరంలోని ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణ అధ్యక్షతన ఎంపిడిఒ ఎ.మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జలజీవన్‌మిషన్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహజంచారు. ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లడుతూ ఈకార్యక్రమ ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కొళాయినీటిని అందించడమేనన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ సుదర్శన్‌బాబు మాట్లాడుతూ నీటిని నిల్వ చేసి సంరక్షించుకోవడం, ఇంకుడు గుంటలపై నీటి విలువలపై అవగాహన కల్పించారు. సిడబ్లు ఎస్ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు కార్యాచరణ చేస్తుందదాలన్నారు. ప్రనజల భాగస్వామ్యంతో ఈకార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు, , పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటా

**ఉదయగిరి మే 18 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మూలే వినయ్‌రెడ్డి అద్యక్షతన వైఎస్ఆర్‌సిపి పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకూరు దనుంజయరెడ్డి వచ్చారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి నాయకులు మాట్లాడుతు ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి పార్టీ సస్పెండ్ చేసిన తరువాత ఉదయగిరి నియోజకవర్గ కార్యకర్తలు కకలా వికలమైయ్యారని తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాలలో సంక్షేమవ థకా లపై ,నియోజవకర్గ అభివృద్దికై ఏనాయకుడ్ని కల వాలో తెలియడం లేదని ఈ సందర్బంగా ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు.మూలే వినయ్‌రెడ్డి మా ట్లాడుతు నియోజకవర్గంలో ముఖ్యంగా ఉదయగిరి మండలంలో చాలా వరకు పనులు పెండింగ్‌లో ఉన్నాయని ఈ సమస్యలన్నింటిని అధిష్టానం దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ధనుంజయరెడ్డిని కోరారు. నియోజకవర్గ పరిశీలకులు ధనుంజయరెడ్డి మాట్లాడుతు నియోజకవర్గంలోని వైఎస్ఆర్ సిపి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఖచ్చితంగా అండగా ఉంటానని సమస్యలపైన నియోజకవర్గ ఇన్‌చార్జిపైన తగిన నివేదిక రూపొందించి సిఎం ద్వారా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య, గురు



వారెడ్డి, అల్లూరురాజు,శ్రీనివాసులురెడ్డి,ఓబుల్‌రెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతి, వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యకర్తలు సీనియర్‌నాయకులు పాల్గోన్నారు.

## ఏపిజిబి సేవలు సద్వినియోగం చేసుకోండి



**కలువాయి మే 18 ప్రభాతవార్త** ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వినియోగదారులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని ఏపిజిబి చైర్మన్ రాకేష్ కష్యాప్ పేర్కొన్నారు. కలువాయిలోని విద్యుత్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన ఏపిజిబి బ్యాంకుని చైర్మన్ చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం వినియోగదారులను ఉద్దేశించి చైర్మన్ ,ఆర్ఎం శైలేంద్రనాద్ మాట్లాడుతు ప్రభుత్వ రంగ బ్యాంకులలో అత్యధికంగా వడ్డీ ఇస్తున్న బ్యాంకు ఏపిజిబి అన్నారు. ఇప్పటి వరకు కలువాయి శాఖ బ్యాంకు డిపాజిట్లు 32 కోట్లు ఉండగా బ్యాంకు ద్వారా వినియోగదారులకు 42 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. మహిళలకు సంఘ బంద గ్రూప్‌ల ద్వారా వారి అభివృద్ధికి తోడ్పడుతు 20 లక్షల వరకు అందించడం జరుగుతుందని అన్నారు. వీరితోపాటు జీవితాభీమా సదుపాయాలలో ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ద్వారా 4 లక్షల వరకు జీవిత భీమా అందించడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా రైతులకు విద్యార్దులకు వ్యాపారులకు అనేక రంగా వారికి సకాలంలో రుణాలు అందించడంతోపాటు వారి జీవన సరళిలో అనేక విధాలు వినియోగదారుల అభివృద్ధికి ఏపిజిబి ఎంతగానో సహకారం అందిస్తుందని అన్నారు. అనంతరం నగదు సరఫరా అంతరాయం లేకుండా అందుబాటులో ఉండేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన వాహనాన్ని నిర్వాహకులు ప్రారంభించారు. వీటితోపాటు లాకర్ సదుపాయం త్వరలో ఏటిఎం సౌకర్యం అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వి. శ్రీనివాసరావు, బ్యాంకు సిబ్బంది, పెద్దఎత్తున వినియోగదారులు పాల్గోన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం ఎంతో ఉపయోగకరం



**కోవూరు, మే 18ప్రభాతవార్త :** గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి వేదికగా ఈ సర్వసభ్య సమావేశాన్ని ప్రజా ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సర్వసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్రతి ఇంటికి ఎంతమేర ప్రభుత్వ పథకాలు లబ్ది పొందాయో తెలుసుకునేందుకు వీలు పడిందన్నారు. గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై సంబంధిత శాఖ అధికారులు ముందే స్పందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదేవిదంగా మూడు నెలలకు ఓ పర్యాయం నిర్వహించే ఈ సమావేశాలకు అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కోవూరు మండలంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రత్యేకంగా చొరవ తీసుకుని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎవరైనా ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి వారి తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు వారికి అందించారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు వారు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలపై ఎంపీటీసీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, ఉపాధ్యక్షుడు ఎస్. నరసింహులురెడ్డి, సాయిలక్ష్మి, జెడీనపటీసీ సభ్యురాలు శ్రీలత, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, వైద్యులు డాక్టర్ రవిబాబు, డాక్టర్ వెంకటాచలపతి, ఏఈలు జగదీష్, శ్రీనివాసులురెడ్డి, ఏఎస్ డబ్ల్యూ మనోజ్, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, డిప్యూటీ తహసీల్దారన ఇలియాజ్, ఈవోపీఆర్డీ కల్పన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, లక్ష్మీ ప్రసన్న, రాధిక, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణంకోసం పరిశీలన



**ఉదయగిరి మే 18 ప్రభాతవార్త** దుత్తలూరు నుండి ఉదయగిరి మీదుగా సీతారామపురం వరకు సుమారు 40 కిలోమీటర్లు జాతీయ రహదారి నిర్మాణం కోసం ఉదయగిరిలోని అగ్నిమాపక కేంద్రం, హాస్టల్ భవనం, విద్యుత్ భవనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కొలసమీకరణ కోసం సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. హైవే డిఇఇ అనీల్‌కుమార్, ఉదయగిరి తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డి, సర్వేయర్లు రవి, మీరావలి పాల్గోన్నారు.

## మర్రిపాడులో డ్రంక్అండ్‌డ్రైవ్



**మర్రిపాడు,,మే18ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై చుంచులూరు క్రాస్ రోడ్డువద్ద గురువారం ఆత్మకూరు వాహనాల తనిఖీ అధికారి రాములు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఇసుకలోడుతో బద్వేల్‌వైపు వెళుతున్న ఓ ట్రాక్టర్‌ను ఆపి డ్రంక్ అండ్‌డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ట్రాక్టర్ డ్రైవర్‌మద్యం సేవించినట్లు గుర్తించి డ్రైవర్‌పై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

## సేవా వజ్ర, సేవా రత్న కైవసం చేసుకున్న వాలంటీర్లకు అభినందనలు

**అనంతసాగరం,మే18ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విజయవాడలో ఉత్తమ ప్రతిభ కనబరచిన సచివాలయ గ్రామ వాలంటీర్లకు సత్కారం చేయనున్నారు. ఈసందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో అనంతసాగరం మండలం సోమశిల సచివాలయానికి చెందిన ఇద్దరు వాలంటీర్లు లసేవ వజ్రకు, ఐదు సచివాలయాల వాలంటీర్లు సేవారత్నకు ఎంపికైన గ్రామ వాలంటీర్లకు మండల సచివాలయాల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి అభినందనలు తెలిపారు.

## స్వీపర్స్‌కి కనీసవేతనాలు ఇవ్వండి

**వలేటివారిపాలెం మే 18 , ప్రభాతవార్త** ఇటీవల నాడు-నేడు పథకం కింద పాఠశాలలో నియమించిన 4వ తరగతి ఉద్యోగులకు కనీసవేతనాల చట్టం అమలుచేయాలని జిల్లా సీఐటీయూ నాయకుడు జీవీబి కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. గురువారం స్థానిక హైస్కూలునందు స్వీపర్స్ సమావేశం జరిగింది. ఈ సమావే శంలో జిల్లా నాయకులు గుండ్లతోటి మాధవమూర్తితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిం చా రు. గత నాలుగేళ్లుగా ఆయాలు పరిమితికి మించి సేవలు అందిస్తున్నారన్నారు. అయినా వారికి కనీసవేతనాలు ఇవ్వడం లేదన్నారు. తాజాగా 6వేలు జీతంలో వాచ్‌మన్‌లు నియమించినట్లు తెలిపారు. నామమాత్రపు జీతంతో వారి సేవలను వినియోగించడం దారుణమన్నారు. వీరిందరికి కనీసవేతనాలు చట్టం అమలు చేయా లన్నారు. తద్వారా ఆయా కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండ్లూరి రాహేల మ్మ, జడ సుజాత, గంగవరపు బాగ్యమ్మ కూడల మల్లేశ్వరి, బొమ్మినేని రాజమ్మ, లింగాబత్తిన ఆదిలక్ష్మి పోకూరు లక్ష్మమ్మ, దువ్వూరి మేరీకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి యాన్.పీ.ఏ మొత్తాలను 100శాతం రికవరీ చేయండి

**నెల్లూరు అర్బన్,మే18,ప్రభాతవార్త** గురువారం సాయంత్రం డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి స్త్రీనిధిలో యాన్‌పీఎ ఎక్కువగా ఉన్న 58మంది సీసీలతో డిఆర్‌డిఎ మీడింట్‌హాల్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ 58మంది సిసిల పరిధిలో ఉన్న స్త్రీనిధి యాన్‌పిఎ మొత్తాలను 100శాతం రికవరీ చేయవలసినదిగా ఆదేశించడంజరిగింది. అదేవిధంగా ప్రతిరోజూ 58మంది సీసీలు రికవరీ చేసి స్త్రీనిధికి పంపించిన మొత్తాలను గూగుల్ షీట్లో అప్డేట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో పిడిడిరాజు, ఏజీఎం స్త్రీనిధి కామాక్షయ్య, ఏరియా స్త్రీనిధి మేనేజర్‌ల సిసిలు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కి చిత్తశుద్ధి వుంటే తాను విసిరిన సవాల్‌ని స్వీకరించాలి

**కావలి, మే 18 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి చిత్తశుద్ధి వుంటే తాను విసిరిన సవాల్‌ని స్వీకరించాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు డిమాండ్ చేశారు. కావలి టిడిపి కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అభివృద్ధిని గాలికొదిలేసి అక్రమంగా సంపాదన దోచుకొని, దాచు కుంటున్నాడే తప్ప ఇక ఒరిగిందేమి లేదని దుయ్యబట్టారు. అవినీతి, అక్రమ గ్రావెల్ తరలింపులో కోట్లు గడించాడన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టాడన్నారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి అన్న కార్యక్రమంలో కా వలి నియోజకవర్గంలో, పట్టణంలో తాము తిరిగినప్పుడు ప్రజల నుంచి అనూహ్యస్పందన వచ్చిందన్నారు. సైకో జగన్ పాలన పోవాలని, చంద్రబాబు నాయుడు సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుతూ ఎదురుచూ డటం కనిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ప్రజలు పడుతున్న బాధల్ని స్వయంగా తెలుసుకోగలి గానన్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కరపత్రాలు పంచుతూ వారి సమస్యలు అడిగినప్పుడు ప్రజలు ఆవేదనను వ్యక్తం చేశారన్నారు. పెన్షన్, రేషన్ పంపిణీలో వైసిపి నాయకులు ఏకపక్షంగా వ్యవహరి స్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయన్నారు. కల్తీ మద్యం, విద్యుత్ చార్జీల పెంపు, నిత్యావసర ధరల పెంపు, తాగునీటి సమస్య, తుమ్మలపెంట రోడ్డు దుస్థితి, గ్రావెల్ మాఫియా, జగనన్న మెగా కాలనీ అవినీతి, టిడ్కో గృహాలు, అక్రమ లేఅవుట్లు, నిర్మాణం చేపట్టని సైడు కాలువలు, అమలుకాని ఆరోగ్యశ్రీ, ఎవరికి అందని రంజాన్ తోఫా తదితర సమస్యలపై ప్రజలు ధైర్యంగా చెప్పారన్నారు. ఈ పరిస్థితులకు కారణం



కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. అనంతరం ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజల నుండి సేకరించిన సమస్యల పత్రాలను కారులో భద్రపరిచి, కారుకు మాలేపాటి జెండా ఊపి పార్లమెంటు కార్యాల యానికి పంపారు. టిడిపి రాష్ట్ర, జిల్లా, పట్టణ నేతలు పాల్గొన్నారు.

## రామకృష్ణా డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ నియామకం

**అల్లూరు, మే 18 ప్రభాతవార్త** అల్లూరు రామకృష్ణా డిగ్రీ, పిజి కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఆలేటి హరిప్రసాద్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిన్సిపాల్‌గా నన్ను నియ మిం చినందుకు రామకృష్ణా విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు. యాజమాన్యానికి కృ తజ్ఞతలు తెలిపారు. 1928 సంవత్సరంలో రామకృష్ణా విద్యాసంస్థలు స్థాపించి ఇప్పటికి 95 సంవత్సరాలు పూర్తి చేసుకొని శతజయంతి ఉత్సవాల వైపు అడుగులు వేస్తున్నామని ఈ విద్యా సంవత్సరం నుండి బిసిఎ, బిబిఎ కోర్సులను నూతనంగా ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. రామకృష్ణా విద్యాసంస్థల నుండి చదువు పూర్తి చేసుకున్న పూర్వపు విద్యార్థులు ఉన్నత స్థానాలలో వున్నారని తెలిపారు. నూతన ప్రిన్సి పాల్‌ని అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. రామకృష్ణా విద్యాసంస్థల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మాదిగలు హక్కుల కోసం యుద్ధానికి సిద్ధం కావాలి

రాపూరు,మే18ప్రభాతవార్త తమ హక్కులు సాధించుకునేందుకు మాదిగలు యుద్ధానికి సిద్ధం కావాలని వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మార్పిఎ స్ఇన్‌చార్జ్ గోవిందు రంగయ్య పిలుపునిచ్చారు. రాపూరు మండలంలోని వీరాయపాళెం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు ఎమ్మార్పిఎస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాదిగ జాతీ మొత్తం యుద్దానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. యుద్ధం చేయకపోతే చివరకు బానిసత్వం మిగులుతుందని, యుద్ధం చేయని జాతులు అంత రించి పోతాయని, మాదిగలుచేస్తున్నది ధర్మయుద్ధ మని ఈ యుద్ధంలో అంతిమ విజయం మాది గలదేనని ధీమా వ్యక్తంచేశారు. యంఆ ర్‌పిఎస్ గ్రామ నాయకులు సిహెచ్ రమణ య్య ,కోమ్ముల రమణయ్య, సర్వేపల్లి శ్రీనయ్య, గం పాల పుల్లయ్య, పలువురు ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు వున్నారు.



## విద్యార్ధులకు స్వతంత్ర సమరయోధుల చరిత్ర

రాపూరు,మే18ప్రభాతవార్త స్వతంత్ర సమరయోధుల జీవిత చరిత్రపై విద్యార్ధులకు అవగాహనను రాపూరు గ్రంధాలయ అధికారిణిధనమ్మ కల్పించారు. గురువారం స్దానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా విధ్యార్దులకు స్వాతంత్రపోరాటంలో పనిచేసిన మహావీరుల చరిత్రలను వారికి చదివి వినిపించారు. నాడు ఆటువంటి మహా వీరుల పోరాటంతోనేఈ నాడు మనం స్వాతంత్రాన్ని అనుభవిస్తున్నట్లు తెలిపారు. అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోని దేశ భక్తిని ప్రతిఒక్కరు పెంపోందించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్దులు, పుస్తక పఠన ప్రియులు గ్రంధాలయ సహాయకుడు వెంకటేశ్వర్లు పాల్గోన్నారు.



## పోలినేనిపాలెంలో ఇదేం ఖర్మ కార్యక్రమం

వలేటివారిపాలెం మే 18 , ప్రభాతవార్త మండలంలోని పోలినేనిపాలెంలో గురువారం రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఒక అవకాశం ఇవ్వమని ప్రజలను ప్రాధేయపడి చివరకు వంచనకు గురి చేశారని వివరించారు. ఒక అభివృద్ధి పనికూడా జరగలేదన్నారు. కార్యకర్తలంతా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వ్యతిరేకవిదానాలను తెలియచేశారు. గడపకు గడపకు వచ్చే వైసీపీ నేతలను నిలదీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదెమ్మ, తెదేపానేతలు మానికొండ కొండయ్య కాకుమాని హర్ష, నవులూరి రాజా, మాదాల చిరంజీవి, మామిళ్లపల్లి మాధవ, వీరభద్రుని మల్లికార్జున ఎండ్లూరి ఏసు, హనుమంతరావు, గాజులవర్తి మోషే, వేమయ్య, ఆదాము, ఎండ్లూరి ప్రవీణ్, కార్తీక్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పార్కులలో మౌలిక వసతులు కల్పించండి

నెల్లూరు కార్పొరేషన్,మే18,ప్రభాతవార్త నగరంలోని అన్ని పార్కులలో పచ్చదనాన్ని పెంచి, ఉత్సాహాన్ని పెంపొందించే ఆట వస్తువులతో పాటు పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా మౌళిక వసతులు కల్పించేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నగరంలోని స్వతంత్ర పార్కు, పినాకినీ పార్కు, చిల్డ్రన్స్ యపార్కులను కమిషనర్ గురువారం పరిశీ లించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి సెలవులు నేపథ్యంలో చిన్నారులు ఎక్కువగా పార్కులలో సందర్శిస్తారని ఆహ్లాదానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పార్కులలో కల్పించాలని సూచించారు. పచ్చదనం పెంచడానికి మొక్కలకు సమయానుకూలంగా నీటిని అందించాలని సూచించారు. పార్కులలోని వివిధ విభాగాల్లో అవసరమైన నూతన క్రీడా సామాగ్రి ఏర్పాట్లను చేయాల ని, అధికారులను కోరారు. పార్కులలో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, ఈఈ చంద్రయ్య, డిఈలు అనిల్, సురేష్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్ వికాస్‌మర్మత్

నెల్లూరు కార్పొరేషన్,మే18,ప్రభాతవార్త నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జనార్ధన్‌రెడ్డి కాలనీలో నిర్మించిన మురుగునీరు శుద్ధి కేంద్రాన్ని వికాస్ మర్మత్ పరిశీలించారు. పబ్లిక్ హెల్త్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ గురువారం ప్లాంట్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న రీసైక్లింగ్ ప్రక్రియను ఎలా నిర్వహిస్తున్నారో చూశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ చర్యలలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని 53,54డివిజన్ల ప్రాంతాల మురుగునీరు డ్రైన్‌కాలువల ద్వారా ప్లాంటుకు చేరుతుందని తెలిపారు. ఈ విధంగా సేకరించిన మురుగునీరు రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా సురక్షిత నీరుగా మార్చి వ్యవసాయ అవసరాలకు వినియోగించనున్నామని తెలిపారు. కాలుష్య నియంత్రణకై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సూచించిన విధివిధానాలను పటిష్టంగా అమలు చేసి కార్యక్రమంలో భాగంగా నగరవ్యా ప్తంగా నిర్మించిన అన్ని మురుగునీటి శుద్ధి కేంద్రాలను త్వరలో వినియోగంలోకి తెస్తామని కమిషనం వెల్లడించారు. పబ్లిక్ హెల్త్ ఎస్ఈ గోపాల్‌రెడ్డి, డిఈ అలీ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, ఈఈ చంద్రయ్య, డిఈ అనిల్, సచివాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

